
# జంతు సంరక్షణ పక్షోత్సవాలు



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 3 మనం న్యూస్‌: భీమదేవరపల్లి పశువైద్యశాలలో జంతు సంరక్షణ పక్షోత్సవాలు నిర్వహించారు. మంగళవారం జంతు సంరక్షణ పక్షోత్సవాల సందర్భంగా పెంపుడు కుక్కలకు యాంటీవైరస్ ఉచితంగా వేయడం జరిగిందని మనతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంపుడు కుక్కల ద్వారా సంక్రమించే రేబిస్ వైరస్ మనుషులకు వ్యాపించకుండాఉండేందుకు నియంత్రించేందుకు అంటి రేబిస్ టీకాలు కుక్కలకు ఉచితంగా వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు




# మనం



## వరంగల్

హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, జనగాం

బుధవారం | 4 | ఫిబ్రవరి | 2026 | పేజీలు – 1


# నిర్ధేశిత గడువులోగా పనులు పూర్తిచేయాలి



### ఎంజీఎం ఆసుపత్రి పర్యవేక్షకులు హరీష్ చంద్ర

వరంగల్, ఫిబ్రవరి 3(మనంప్రతినిధి): వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, సంబంధిత పనుల పురోగతిపై మంగళవారం ఎంజీఎం ఆసుపత్రి పర్యవేక్షకులు హరీష్ చంద్ర రెడ్డి నిర్మాణ ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈఈ టీజీఎంఎస్ఐడీసీ, ఈఈ ఆర్‌అండ్బీ శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ఎల్‌అండ్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆసుపత్రి నిర్మాణ పనుల్లో వేగం పెంచి, నిర్ధేశిత గడువులోగా పనులు పూర్తిచేయాలని నిర్మాణ సంస్థను సూచించారు. ప్రతి వారం పనుల పురోగతి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన స్టామ్ వాటర్ డ్రైన్స్, మంచినీటి సరఫరా వ్యవస్థ, ఇతర మౌలిక సదుపాయాలు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే మెడికల్ ఎక్విప్మెంట్ ఏర్పాట్లను కూడా సమాంతరంగా వేగవంతం చేయాలని అన్నారు. ప్రారంభోత్సవానికి అవసరమైన విధంగా అన్ని నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని నిర్మాణ సంస్థ ఎల్‌అండ్టీను ప్రత్యేకంగా కోరారు. ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేలా పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని హరీష్ చంద్ర రెడ్డి తెలిపారు.




## సఖి భవన నిర్మాణాన్ని

# త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

వరంగల్, ఫిబ్రవరి3 (మనంప్రతినిధి): వరంగల్ ఆటోనగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న వన్ స్టాప్ సఖి భవన నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న సఖి భవనాన్ని పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భవన నిర్మాణానికి అవసరమైన అదనపు నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సఖి భవనానికి అనుబంధంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వెంటనే డిమార్కేషన్ చేయాలని స్థానిక తహశీల్దార్కు ఆదేశాలు జారీ చేశారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు సమగ్ర సేవలు అందే విధంగా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, తహశీల్దార్ శ్రీకాంత్, సఖి కేంద్ర నిర్వాహకులు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.


WANTED REPORTERS

మనం

కావలసిన జిల్లాలు

వరంగల్, జనగామ, ములుగు,
మహబూబాబాద్, భూపాలపల్లి, సిరిసిల్ల

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని
మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతోంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

సంప్రదించాల్సిన నెంబర్
93912 85007


# మేడారానికి 'యునెస్కో' గుర్తింపు మంత్రి సీతక్క తోనే సాధ్యం

### మేడారం జాతర విజయవంతంలో మంత్రి సీతక్క కృషి ఎనలేనిది...

### కలెక్టర్, ఎస్పీ మరియు అధికారులందరికి అభినందనలు....

### జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి...

ములుగు,ఫిబ్రవరి 3, మనం ప్రతినిధి: ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన కుంభమేళా మేడారం సమ్మక్క సారక్క మహా జాతర మునిపెన్నడూ లేని విధంగా విజయవంతమైందని జాతర విజయవంతం కావడంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క కృషి ఎనలేనిదని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు మంగళ వారం స్థానిక విలేఖరులతో సాంబశివరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి వందల కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి బావితరతరాలకు గుర్తుండే విధంగా వేయి సంవత్సరాల చరిత్రను నిర్మించిన మహనీయురాలు మంత్రి సీతక్క అన్నారు జాతర నిర్వహణలో మంత్రి సీతక్కకు వచ్చిన మంచి పేరును తట్టుకోలేని కొందరు రాజకీయ కుట్రలకు పాల్పడడం విచారకరమన్నారు ప్రపంచ దేశాల నుండి భక్తులు వచ్చి మేడారం జాతర అద్భుతం అని కితాభిస్తుంటే స్థానిక ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా సీతక్క ప్రతిష్టను తగ్గించలేరన్నారు మేడారం జాతరపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తాను మరియు కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు



తెలిపారు దుష్ప్రచారం చేసే వ్యక్తులు లేదా వ్యవస్థల పట్ల తాము క్షమా గుణం కలిగి ఉన్నా సమ్మక్క సారలమ్మలు వారికి తగిన శాస్తి చేస్తారని అన్నారు రాబోయే రోజుల్లో మేడారం జాతరకు యూనిస్కో గుర్తింపు తీసుకురావడం సీతక్కతోనే సాధ్యమని సాంబశివరెడ్డి అన్నారు పదిహేను రోజులపాటు కారోబార్ నుండి కలెక్టర్ వరకు వేలాదిమంది సిబ్బంది ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ఎస్పీ అహర్నిశలు కష్టపడి పనిచేసి మేడారం మహా జాతరను విజయవంతం చేసిన వారందరికీ పేరుపేరున అభినందనలు తెలిపారు.